# షడ్గ్రహ యోగం – 2020 సం. Sep 13 నుండి 2021 సం. Sep 13 వరకు

-----------------------------------------------------------------------------------------------------------

## మన ప్రపంచంలో ఏం జరగబోతుంది? సూర్యుడు Aug 13 లో సింహ రాశి లో ప్రవేశించారు

-----------------------------------------------------------------------------------------------------------

ఈ నెల Sep 13 వ తేది – 10.45 నుండి, 14, 15 తేదులు, ఈ మూడు రోజులు, 15 వ తేది, మధ్యాహ్నం 2.20 వరకు ఈ 6 గ్రహాలు,

1. సింహ రాశి లో - సూర్యుడు
2. కర్కాటక రాశి - చంద్రుడు
3. కన్యా రాశి లో - బుధ గ్రహం
4. మేష రాశి - మంగళ గ్రహం – అరుదైనది ఇది
5. ధనుస్సు రాశి - గురు గ్రహం – 12 సం. తర్వాత ఇక్కడికి వచ్చారు
6. మకర రాశిలో - శని గ్రహం – 30 సం.ఒకసారి ఇక్కడికి వచ్చారు.

ఇలాగ 6 గ్రహాలు తమ తమ స్వగృహాలలో కూర్చున్నవి. ఇది దాదాపు 600 సం. క్రితం మాత్రమే జరిగిన గ్రహ సమ్మేళనం. ఇప్పుడు మన కాలంలో జరిగినది. అయితే ఇవి ఇలా ఎంత కాలం ఉంటాయి? అన్న ప్రశ్నకు, ఇవి, Sep 13 వ తేది, 10.45 సరిగ్గా ఈ సమయంలో వాని స్వంత రాశి లోకి ప్రవేశించాయి; ఆనాటి నుండి, 13 వ తేది పూర్తిగ, 14 వ తేది, పూర్తిగ, 15 వ తేది,

మధ్యాహ్నం 2.20 సా.వరకు, తమ స్వంత రాశి లో స్వగృహములలో ఉంటాయి. దీనినే షడ్రహ యోగం అంటారు.

ఈ సందర్భము లోనే, కుజ(Mars) గ్రహం, భూమి కి అతి దగ్గరగా రాబోవు చున్నది. దాని ఫలితంగా, ఇంకను 3 కాల సర్ప దోషములు, కలుగ బోవు చున్నది.

భూమి ఆకర్షణ శక్తికి, కుజ గ్రహము దగ్గరగా వచ్చినపుడు, అగ్ని ప్రమాదాలు, భూకంపాలు, యుద్ధాలు, అనేక కాల మృత్యువులు, దారుణ మృత్యువులు, అపమృత్యువులు సంభవించును. కుజ గ్రహం, తన మేష రాశి నుండి, మీన రాశి కి వచ్చినపుడు, జల ప్రమాదములు, జల గండములు సంభవించును. దీని ఫలితముగా, వరదలు, నదులు పొంగి, గ్రామాలు ముంచి వేయ బడటము, పంట నష్టములు, గోవులు, గేదెలు, మరణాలు, గృహాలు నీటిలో మునిగిపోవటము, నిలువ నీడ, తినుటకు ఆహారం లేక మానవులు విల విల లాడి పోవుదురు. ఇందులో ఎందరో వృద్ధులు డయాబెటిస్ వంటి అనారోగ్యాలతో, మరణిస్తే, పిల్లలు, పాలు లేక, ఆహారం లేక ప్రాణాలు కోల్పోతుంటారు.

కాల సర్ప దోషము అంటే – ఒక మాటలో. “మృత్యువు” అన్న మాటకు, పై పదం వాడుకలో ఉన్నది.

ఇవి కాక, మరలా పంచ 5 గ్రహ యోగం, అనగా కేవలం 5 గ్రహాలు మాత్రం, తన స్వంత గృహాలలో ఉండుట; మరియు, చతుర్ గ్రహ యోగం లు సైతం, ఇపుడే ఉన్నవి. ఇవన్నీ (4) పరిశీలించి, వచ్చే సం. sep 13 వరకు ఏం జరుగబోతుందో పరిశీలిస్తే, ఇక్కడ మనం, నీకేం జరుగుతుంది? నా వాళ్ళకేం జరుగుతుంది? అంటూ పర్సనల్ గ ఆలోచించరాదు.

1. మానవులు ఎంతో కష్టపడి పని చేస్తుంటారు. పనిలో అలసి పొయిన వారికి, ఎంటర్ టైన్ మెంట్ కోరుకుంటారు. అదియే, మూవీ ఫీల్డ్ – సమస్త ప్రపంచం లోని, ఎంటర్ టైన్ మెంట్ నిచ్చే, మూవీ ఫీల్డ్ కి, బాగ పెద్ద నష్టములు కష్టములు రాబోవు చున్నవి.ఇప్పుడున్న స్థితి లో చాలా సమస్యలుంటే, మరింత దుస్థితికి తీసుకొని పోవు పరిస్థితులు ఎదురు అవుతున్నవి.అయినా మీరందరు ధైర్యం తో నిలబడాలి. ఒక వంక కోవిడ్ – 19, దీని వలన ప్రపంచానికి కల్గిన నష్టం, అంతా, ఇంతా కాదు, కోవిడ్ దుష్ ఫలితాలు వల్ల, నిరుపేదలు, మధ్య తరగతి కుటుంబాలు, దాదాపు కూలిపోయి ఈ నాటికి, నిలద్రొక్కుకోలేకున్నవి.

నా ఆర్ధిక స్థితి ఎలా ఉంటుంది? ఈ ప్రశ్న వ్యక్తిగతంగ వేసుకోవటం తప్పు కాదు కానీ, అసలు అందరికీ ఎలా ఉంటుంది. ప్రపంచానికి ఆర్ధిక వ్యవస్థ ఎలా ఉంటుంది. ఇదే సరియైన ప్రశ్న!

కోవిడ్ 19 వల్ల చాలా రంగాలకు, తీవ్రమైన, ఆర్ధిక పీడ కలిగింది. దాని నుండి ఈనాటికీ జనులు తేరుకోక ముందే, ఇపుడు, ఈ గ్రహాలు కూటాల వలన, ప్రపంచ ఆర్ధిక వ్యవస్థ చాలా చాలా దెబ్బ తింటుంది. ఎందరో ధనవంతుల జీవన గతులు పూర్తిగ మారిపోయి, ఎంతో చెదిరి పోయి,వారు ఊహించనివన్నీ, ఎదుర్కొంటారు.వ్యాపారాలన్నీ దగ్ధమవుతాయి; గృహాలు దగ్ధ మవుతాయి, చివరికి 'మనసే' దగ్ధ మవుతుంది. ఆస్తులు చేతులారా అమ్ముకునే, పరిస్థితులు తారు మారు అవుతాయి. ఓడలు, బళ్ళు అవుతాయి. అంటే అంత చిన్న స్థాయికి ఎందరో క్రిందికి రావలసి వస్తుంది. అక్రమంగా, కొందరి మోసాలకి,గురియై, తమ ఆస్థులు పోగొట్టుకునే దీనమైన దారిద్ర్య పరిస్థితులు

ముందు రాబోతున్నట్లు కనిపిస్తున్నవి. ఇప్పుడున్న పరిస్థితి కన్న- దుస్థితి లోకి వెళ్ళకుండా ఉండాలి. ఈ సం. Sep 23 నుండి, మోసపు వ్యాపారాలు, నకిలీ వ్యాపారాలు నిలువునా దోచుకునే వ్యాపారాలు, ఇంతకు ముందు, ఈ లోకం లో ఎప్పుడూ రాని విధంగా, వ్యాపారాలలో ద్రోహాలు జరగబోవుతున్నవి.

## రాజకీయంగా – పాలనలు ఎలా ఉంటాయి?

రాహు, కేతువుల ప్రభావం వలన, కొన్ని కొన్ని దేశాలు యుద్ధాలు చేయాలనే తీవ్ర వాంఛ తో, యుద్ధ సన్నద్ధాలలో ఉన్నారు. ఈ పరిణామాలు చాలా తీవ్రంగా ఉన్నవి. రాహు కేతువులు ప్రభావం ఉంటే ఇంకేం చెప్పగలం? కేవలం 52 గంటల పాటే – 6 గ్రహాలు ఇలా స్వగృహాలలో ఆశీనులు కావటం, చాలా అరుదుగా జరిగినది.

ఈ ప్రపంచంలో – 3 గ్గురి ఆర్థిక పరిస్థితులు ఘోరంగా, ఉండబోవుచున్నవి.

ఎవరు ఈ ముగ్గురు?

1. ప్రపంచం
2. ప్రతి దేశం
3. ప్రతి వ్యక్తి

1. ఆర్థిక మైన తీవ్ర పరిణామాలు
2. ప్రకృతి వైపరీత్యాలు
3. వ్యక్తిగతంగా తెలియని తీవ్ర అశాంతి, ఆవేదన, మానసికంగా ఎమ్టీనెస్, అనారోగ్యాలు, డిప్రెషన్స్ ఇలా అయోమయ స్టితులు.
4. దీనికి ఏం చేస్తే ఈ సం. ఈ భయంకర ఆర్థిక, మానసిక, కష్టాల నుండి గట్టేక్క గలమో మనం తర్వాత చూద్దాం.